అర్హతే ప్రామాణికంగా సంక్షేమం


ఎన్నికల ప్రచారంలో కారుపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న భూమన అభినయ్

- టీడీపీ బూటకపు హామీలు నమ్మకండి
- మీ ఓటుతో ఆదరించండి.. మీ బిడ్డగా సేవ చేస్తా
- 5, 6, 7, 8, 9 వార్డులలో భూమన అభినయ్ జోరుగా ఎన్నికల ప్రచారం

తిరుపతి మంగళం: దేశ రాజకీయాల్లోనే ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి 'జగన్ అంటేనే ఓ నమ్మకం' అనేలా రాష్ట్ర ప్రజల గుండెల్లో స్థిరంగా నిలిచిపోయిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ తెలిపారు. కులం, మతం, పార్టీలు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి పేదవాడికి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు లబ్ధి చేకూర్చిన గొప్ప నాయకుడు జగనన్న అని కొనియాడారు. తిరుపతి 5, 6, 7, 8, 9వ వార్డులలో బుధవారం టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, కార్పొరేటర్లు పుల్లూరు అమర్‌నాథ్‌రెడ్డి, తిరుపతి మునిరామిరెడ్డి, ఇన్‌చార్జ్‌లు చిమట రమేష్, ఆదం సుధాకర్‌రెడ్డి, మహ్మద్‌కాసీమ్(చోటాబాయ్) ఆధ్వర్యంలో భూమన అభినయ్ వేలాదిమందితో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్నకు జేజేలు పలుకుతూ అభినయ్‌పై పూలవర్షం కురిపిస్తూ హారతులతో స్థానిక ప్రజలు నీరాజనం పలికారు. తిరుపతిని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన తర్వాతే తిరుపతి నగర ప్రజల వద్దకు వచ్చి ధైర్యంగా ఓట్లు అడుగుతున్నానని అభినయ్ చెప్పారు. అదే టీడీపీ, జనసేన కూటమి నాయకులు గతంలో తాము ఈ అభివృద్ధి చేశామని చెప్పుకునే ధైర్యం, దమ్ము వాళ్లకి ఉందా అని ప్రశ్నించారు. తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓట్లు వేసి గెలిపించాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. తిరుపతిలో చిత్తూరు రౌడీమూకలు, కూటమి నేతల అరాచకాలు కళ్లారా చూస్తున్నామని, వారికి ఓటుతో బుద్ధి చెబుతామని స్థానిక ప్రజలంతా ముక్తకంఠంతో చెప్పారు. ఎన్నికల సమయంలోనే చిత్తూరు గూండాలు ఇంతటి ఆగడాలు చేస్తే వీరికి ఓట్లు వేసి గెలిపిస్తే తిరుపతి ఆధ్యాత్మిక నగరాన్ని అరాచక నగరంగా మార్చేస్తారని స్థానిక ప్రజలు మండిపడ్డారు. భూమన అభినయ్ మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబు ప్రజలను ఏదో ఒక రకంగా మాయ చేసేందుకు ప్రయత్నిస్తారన్నారు. టీడీపీ చెప్పే బూటకపు హామీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న దురాలోచనతోనే టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడ్డాయని మండిపడ్డారు. టీడీపీ అధికారంలో ఉన్నపుడు ప్రజలకు ఏదైనా మేలు చేసి ఉంటే కూటమిగా ఏర్పడాల్సిన అవసరం ఉండేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఓట్లు వేసి గెలిపిస్తే ఐదేళ్లు మీ బిడ్డగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రసాద్, నాదమునిరెడ్డి, నారాయణరెడ్డి, బాలాజీ, హరి, ప్రసాద్, రామచంద్రారెడ్డి, గఫూర్, మురళి, సుబ్బరాయల్, లోకేశ్వర్, నరేష్ పాల్గొన్నారు.



తిరుపతి కొర్లగుంటలో జనసునామీ నడుమ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భూమన అభినయ్



కొర్లగుంటలో అభినయ్‌ని గజమాలతో సత్కరిస్తున్న పార్టీ శ్రేణులు, సెల్ఫీలు దిగుతున్న స్థానిక ప్రజలు


44వ డివిజన్ ప్రచారంలో రజక నేతలు అందించిన టీ తాగుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, మేయర్ శిరీష, వైఎస్సార్ సీపీ నేతలు


4వ డివిజన్ పోస్టల్ కాలనీలో అభినయ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తొండమల్ల పుల్లయ్య తదితరులు

క్లుప్తంగా

కార్మికులకు లయన్స్ సత్కారం

తిరుపతి కల్చరల్: మేడే సందర్భంగా లయన్స్ క్లబ్ తిరుపతి గరుడాద్రి ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వద్ద పని చేసే కార్మికులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మక్కిన భాస్కర్ ఆర్థిక సాయంతో 480 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. లియో క్లబ్ అధ్యక్షుడు రోహిత్, కార్యదర్శి కుమార్, శ్రీనివాస్, బాబు ఆధ్వర్యంలో కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి శంకర్, కోశాధికారి చక్రపాణి, సభ్యులు రామారావు, సుకుమార్, మధు పాల్గొన్నారు.

కార్మికుడికి ఆర్థిక సాయం

తిరుపతి కల్చరల్: మేడే రోజున సాటి కార్మికుడి గుండె ఆపరేషన్ కోసం 40 వేల రూపాయలు సాయం చేసి తిరుపతి టూవీలర్స్ మెకానిక్‌లు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. కుమ్మరతోపునకు చెందిన టూవీలర్ మెకానిక్ నరేంద్రబాబు గుండె జబ్బుతో స్విమ్స్‌లో వైద్య చికిత్స పొందుతున్నాడు. స్పందించిన తిరుపతి టూవీలర్స్ మెకానిక్స్ అసోయేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి వెంటనే రూ.40 వేలు ఆర్థిక సాయం అందించి చేయూతనిచ్చారు. దీనికి ముందు పద్మావతి పురంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో బుధవారం తిరుపతి టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. టూవీలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మల్లేశ్వరన్, కార్యదర్శి జలంధర్, ఉపాధ్యక్షుడు ప్రభు, కమిటీ ఇన్‌చార్జ్ సోమశేఖర్‌రావు, క్రిష్టారెడ్డి, కేశవ, జాకీర్ ఉన్నారు.

ఈవీఎంలకు రెండో విడత ర్యాండమైజేషన్

తిరుపతి తుడా: తిరుపతి నియోజకవర్గంలో అసెంబ్లీ స్థానాలకు కేటాయించిన ఈవీఎంలకు రెండో విడత కంప్యూటర్ ర్యాండమైజేషన్ నిర్వహించారు. నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ ఘోష్, రిటర్నింగ్ అధికారి ఆదితి సింగ్ సమక్షంలో బుధవారం స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలోని 274 ఈవీఎంలకు రాండమైజేషన్‌లో ఇప్పటికే తొలి విడత పూర్తి చేశామన్నారు. మరింత పారదర్శకత కోసం రెండో విడత రాండమైజేషన్ చేపట్టామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ఒక కంట్రోల్ యూనిట్, ఒక వీవీపాట్, 3 బ్యాలెట్ యూనిట్స్ కేటాయించామని చెప్పారు. రెండో విడత ర్యాండమైజేషన్ ద్వారా ఈవీఎంలను కేటాయించే ప్రక్రియను ఎమ్మెల్యే అభ్యర్థుల సమక్షంలో వివరించారు అదనపు కమిషనర్ చరణ్‌తేజరెడ్డి, అర్బన్ తహశీల్దార్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి


ఓటు హక్కు వినియోగంపై యువతకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శశిధర్‌రెడ్డి

తిరుపతి తుడా: ప్రతి ఓటరు తమ ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకొని తీరాలని శ్రీరమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత డాక్టర్ డీబీ శశిధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మహాత్మా గాంధీ టెంపుల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రధానమైన హక్కు ఓటు అని ఆయన చెప్పారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు పోలింగ్ రోజున మీ పరిధిలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లి కచ్చితంగా ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వాహనదారులు, పాదచారులకు ఓటు విలువ, ఓటు వినియోగంపై కరపత్రాలను పంపిణీ చేశారు. చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(అలిపిరి): టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర సంప్రదాయ ఆలయ శిల్ప కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి సంప్రదాయ కలంకారీ కళలో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి, శిల్ప కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి కోరారు. కళాశాలలో జూన్ 17వ తేదీ వరకు దరఖాస్తులు పొందవచ్చని.. పూర్తి చేసిన దరఖాస్తులను జూన్17వ తేదీ సాయంత్రంలోపు అందజేయాలన్నారు. నాలుగేళ్ల డిప్లొమా, రెండేళ్ల సర్టిఫికెట్ కోర్సుల్లో చేరదలచినవారు వివరాల కోసం www.tirumala.orf వెబ్‌సైట్, 0877-2264637, 98669 97290లో సంప్రదించవచ్చని కోరారు.

అభివృద్ధి చేశాడు.. అభినయ్‌ని ఆశీర్వదించండి

తిరుపతి మంగళం: ఊహించని విధంగా తన భర్త, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ తిరుపతి అభివృద్ధి చేశారని, రానున్న ఎన్నికల్లో ఓట్లు వేసి ఆశీర్వదించాలని ఆయన సతీమణి భూమన మోనీష, అత్త నీరజ కోరారు. తిరుపతి 32, 42వ డివిజన్‌లో బుధవారం కార్పొరేటర్లు శేఖర్‌రెడ్డి, తిరుత్తణి శైలజ ఆధ్వర్యంలో భూమన అభినయ్ గెలుపు కోసం భూమన మోనీష, ఆమె తల్లి నీరజ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డులలో వారు ఏ ఇంటికి వెళ్లినా హారతులు పట్టి అపూర్వ స్వాగతం పలికారు. నిత్యం ప్రజాసేవకే అంకితమై, తిరుపతి అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న తన భర్త అభినయ్‌ని మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో అభినయ్‌ని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతారన్నారు. ఇప్పటికే తిరుపతిలో అభినయ్ చేసిన అభివృద్ధిని ప్రజలంతా కళ్లారా చూశారని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతారన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు ఎం.వెంకటరెడ్డి, నాయకులు ఎం.గిరిధర్‌రెడ్డి, లింగం రమేష్, కొండ మునిరెడ్డి, కేఎం సత్య, వెంకటశివారెడ్డి, ఎ.రవి, ఏడీఆర్ రామరాజు, లక్ష్మి, తిరుత్తణి వేణు, దొరైరాజ్, ఆనంద్ పాల్గొన్నారు.


42వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భూమన మోనీష, నీరజ

నేడు పీవోలు, ఏపీవోలకు శిక్షణ


మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

తిరుపతి అర్బన్: నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సూచించిన ప్రాంతంలో గురువారం ఆ నియోజకవర్గానికి చెందిన పీవోలు, ఏపీవోలు శిక్షణకు హాజరు కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన పోలింగ్ డే సందర్భంగా ఎవరికి అప్పగించిన పనులు వారు చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈనెల 6, 7 తేదీల్లో హోం ఓటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని చెప్పారు. సమావేశంలో డీఆర్వో పెంచల కిషోర్, జిల్లా నోడల్ అధికారులు, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

అరాచకాలు పోయి.. శాంతి రావాలి


తిరుపతిలో చిత్తూరు రౌడీలు సృష్టిస్తున్న అరాచకాలు సమసి పోయి శాంతి నెలకొనాలని పావురాలను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

అభినయ్ గెలుపుతో అభివృద్ధి

తిరుపతి కల్చరల్: తిరుపతిని ప్రపంచ స్థాయిలో సుందర నగరంగా తీర్చిదిద్దాలనే తపనతో నిరంతరం శ్రమిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌ని గెలిపించాలని బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ, కార్పొరేటర్ మోహన్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం వారు 16వ డివిజన్‌లోని యాదవ కాలనీ, ఎస్‌బీఐ కాలనీ, దాసరిమఠం ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి ఎన్నికల ప్రచార కరపత్రాలను పంచుతూ భూమన అభినయ్ విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ నేతలు ఆమోస్, కొండ బాలాజీ, నీలం హరిబాబు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


16 డివిజన్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

మంగళం అభివృద్ధి ఆదర్శనీయం


మంగళం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆ పంచాయతీ ఇన్‌చార్జ్ చిలమంద హరికృష్ణ


రణధీర్‌పురం పంచాయతీలో ఎన్నికలప్రచారం నిర్వహిస్తున్న ఆ పంచాయతీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ


మంగళం సప్తగిరినగర్ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అశోక్‌రెడ్డి

తిరుపతి మంగళం: రాష్ట్రంలోని పంచాయతీలకే ఆదర్శంగా చంద్రగిరి నియోజకవర్గంలోని మంగళంను అభివృద్ధి చేసిన ఘనత తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి దక్కుతుందని రణధీర్‌పురం, సప్తగిరినగర్, మంగళం పంచాయతీల ఇన్‌చార్జ్‌లు లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, చిలమంద హరికృష్ణ తెలిపారు. మంగళంలోని రణధీర్‌పురం, సప్తగిరినగర్, మంగళం పంచాయతీలలో బుధవారం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఒక్కొక్క పంచాయతీలో రూ.10 కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలకే దక్కుతుందన్నారు. పంచాయతీలలోని ప్రతి ఒక్కరు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని పంచాయతీ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, బైరెడ్డి రమేష్, పంచాయతీల అధ్యక్షులు రజాక్, మహ్మద్‌కాసీమ్‌బాషా, పార్టీ నాయకులు బత్తుల గోపి, గణేష్, తుంటి సుధా, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓ, ఆర్పీపై చర్యలు తీసుకోండి


దొరబాబు

తిరుపతి లీగల్: తిరుపతి నగరంలోని 14వ డివిజన్ ఎస్టీవీనగర్‌లో బీఎల్‌ఓ భారతి, ఆర్పీ లక్ష్మి టీడీపీ, జనసేన నాయకులతో కుమ్మక్కై ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశారని వారిని విధుల నుంచి తొలగించాలని తిరుపతి శాసన సభ రిటర్నింగ్ అధికారిని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు టి.మునిబాల సుబ్రమణ్యం(దొరబాబు) కోరారు. అలాగే రిసోర్స్ పర్సన్ లక్ష్మిని కూడా ఆ పదవి నుంచి తప్పించాలని కోరారు. ఓటర్ స్లిప్పులను అడ్డం పెట్టుకొని ప్రజలను ప్రభావితం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే వీరిపై తప్పక చర్యలు తీసుకోవాలని దొరబాబు డిమాండ్ చేశారు. తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అరాచకాలు రోజురోజుకీ ఎక్కువవుతున్నాయని, వీటికి అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

తిరుపతిలో సంఘ విద్రోహ శక్తులు

తిరుపతి లీగల్: పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అల్లర్లు సృష్టించి, దౌర్జన్యాలకు పాల్పడేందుకు సంఘ విద్రోహ శక్తులు తిరుపతిలో తిష్ట వేశాయని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ నాయకులు ఆరోపించారు. పోలింగ్ కేంద్రాలను స్వాధీనం చేసుకునేందుకు 2000 మంది గూండాలను జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తిరుపతిలో దించారని ఓ ప్రకటనలో తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఈ సంఘ విద్రోహశక్తుల ద్వారా తిరుపతి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి ఎన్నికల్లో తాను విజయం సాధించాలని శ్రీనివాసులు కుట్ర చేశారని లీగల్ సెల్ న్యాయవాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలోని సర్వీస్ అపార్ట్‌మెంట్లు, విడిది గృహాలు, లాడ్జిల్లో పోలీస్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి, వీరిని ఏరివేసి ఆరణి శ్రీనివాసులు దుశ్చర్యలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ, జిల్లా ఎన్నికల అధికారులు ఈ విషయంలో తక్షణమే స్పందించాలని సంయుక్తంగా కోరారు. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు దొరబాబు, ఉపాధ్యక్షుడు ఎస్.మోహన్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరహరిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాన శ్రీనివాసులు, తిరుపతి నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి విజయకుమార్ ఈ ప్రకటన విడుదల చేశారు.

వేదాలు విజ్ఞాన భాండాగారాలు


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి

తిరుపతి సిటీ: వేదాలు విజ్ఞాన భాండాగారాలని, మానవ జాతి శ్రేయస్సు కోసం వేదాలు, అధునాతన శాస్త్రాలను అధ్యయనం చేయాలని టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం, కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ, భారతీయ విజ్ఞాన వ్యవస్థల విభాగం సంయుక్త ఆధ్వర్యంలో వేదిక్ వర్సిటీలో విశ్వ వైదిక విజ్ఞాన సమ్మేళనం నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆధునిక శాస్త్రాలను, వేద శాస్త్రాలను కలపడంతో వినూత్న ఆవిష్కరణలు తీసుకురావడానికి ఈ సమ్మేళనం వేదిక కావాలన్నారు. ఢిల్లీ జాతీయ సంస్కృత వర్సిటీ వీసీ శ్రీనివాస వరఖేడి మాట్లాడుతూ వేదశాస్త్రాలు ఏ సమస్యకైనా పరిష్కారాన్ని ఇస్తాయన్నారు. తిరుపతి ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్వీ వేదిక్ వర్సిటీతో కలిసి పనిచేస్తామని చెప్పారు. చంద్రశేఖర సరస్వతీ, ఐకేఎస్ డివిజన్ జాతీయ కో-ఆర్డినేటర్ జీఎస్ఎన్ మూర్తి, వీసీ రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ రాధాగోవింద త్రిపాఠి, వెంకట సుబ్రమణ్యశర్మ, ఫణి యజ్ఞేశ్వరయాజులు, తారకరామశర్మ పాల్గొన్నారు.

కూటమికి ఓటు.. ముస్లిం జాతికి చేటు

– ముస్లింలకు మైనారిటీ నేతల పిలుపు


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి

తిరుపతి కల్చరల్: అడుగడుగునా వంచిస్తూ యావత్ ముస్లిం జాతిని అణచివేతకు గురి చేసే బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి ఓటు చేస్తే యావత్ ముస్లిం జాతి మనుగడకే పెనుముప్పు తప్పదని వైఎస్సార్ సీపీ ముస్లిం మైనారిటీ నేతలు స్పష్టం చేశారు. బుధవారం గిడ్డంగి వీధిలోని ఖాద్రి ఆశ్రమంలో ముస్లిం నేతల సమావేశం నిర్వహించారు. ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో అధికారం కోసం కూటమి కుట్ర పూరిత కుయుక్తులు, మోస పూరిత ప్రలోభాలతో మభ్యపెట్టే విధానాలపై చర్చించారు. ఎన్నికల వేళ అధికారం కోసం కూటమి మోసాలను తిప్పికొట్టాలని సమష్టి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ సయ్యద్ సఫీ అహ్మద్ ఖాద్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఖాదర్‌బాషా, రాష్ట్ర కార్యదర్శి చాంద్‌బాషా మాట్లాడుతూ ఈనెల 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికలు ముస్లింలకు ఎంతో కీలకమైనవని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై నిత్యం వివక్షతో సర్వనాశనానికి పూనుకుందన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో బూటకపు మాటలతో మభ్యపెట్టేందుకు కుయుక్తులు పన్నుతున్నారని తెలిపారు. కూటమి మాయలో పడి ఓటు వేస్తే ముస్లింల మనుగడకే పెను ప్రమాదమన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చే నైజం కలిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ముస్లింలు అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అబ్దుల్ గఫూర్, నిజాముద్దీన్, ఇస్మాయిల్, ఇమ్రాన్, ఇనయతుల్లా, అహ్మద్, అమీర్ పాల్గొన్నారు.

మంచికి మారు పేరు భూమన


సమావేశంలో మాట్లాడుతున్న బొమ్మగుంట రవి

తిరుపతి కల్చరల్: నలభయ్యేళ్లుగా ఒకే పార్టీలో ఉంటూ పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తూ ప్రజలకు సేవలు చేస్తున్న మంచి నాయకుడు ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అని వైఎస్సార్ సీపీ నాయకుడు బొమ్మగుంట రవి స్పష్టం చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఓ సమావేశంలో వలస నేత ఆరణి శ్రీనివాసులు భూమనపై చేసిన దిక్కుమాలిన విమర్శలపై మండిపడ్డారు. ఊసరవెల్లి రాజకీయాలు చేసే ఆరణి శ్రీనివాసులకు భూమనను విమర్శించే అర్హత లేదన్నారు. ఐదేళ్లు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా ఆరణి చేసిన తప్పులు, ద్రోహం, దౌర్జన్యాల కారణంగా ప్రజా వ్యతిరేకత రావడంతో పార్టీ టిక్కెట్ ఇవ్వలేదన్నారు. దీంతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ కాళ్లు పట్టుకొని సీటు పొంది చిత్తూరు నుంచి తిరుపతికి వలస వచ్చాడన్న విషయం తిరుపతి ప్రజలకు తెలుసునన్నారు. భూమన కుటుంబంపై నీతి మాలిన విమర్శలు చేస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మాధవయ్య, కేశవులు, కృష్ణమూర్తి, లోకనాథం, లోకేష్, చెంగల్రాయులు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటు... అభివృద్ధికి మలుపు



కోటకాడపల్లెలో ఎన్నికల ప్రచారం

భాకరాపేట: ఫ్యాను గుర్తుకు ఓటు వేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవి రెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎర్రావారి పాళెం మండలం కోటకాడపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. ఇంటింటికి వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమం, మళ్లీ చేపట్టబోయే ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచా రం చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రజలకు ఏం చేయగలడో అదే చెబుతారు... అమలు చేస్తారన్నారు. ప్రజల సంక్షేమానికి మరోమారు పెద్ద పీట వేశారన్నారు. ప్రజల కోసం ప్రజల కోసం నిరంతరం పరితపించే జగనన్న పాలన తిరిగి రావాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్‌ సీపీతోనే ప్రజల జీవితాల్లో వెలుగులు



మన ఊరికి మన మోహిత్ కార్యక్రమంలో పాల్గొన్న ధ్యానేష్‌రెడ్డి

పాకాల: వైఎస్సార్‌ సీపీతోనే రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని తుడా చైర్మన్, వైఎస్సార్‌ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మద్దినాయనపల్లి పంచాయతీలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దాదాపుగా నెరవేర్చారని, జగనన్న మాట ఇస్తే తప్పని సరిగా నెరవేరుస్తారని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు కేవలం ఓట్ల కోసం మాత్రమే తప్పుడు హామీలు ఇస్తున్నారని తెలిపారు. ప్రజలు టీడీపీ నాయకులు చెప్పే మాటలను నమ్మి మోసపోకూడదని హెచ్చరించారు. తండ్రి తగ్గ తనయుడు, ప్రజలకు సేవ చేసే గుణంతో ప్రజల్లో మమేకమయ్యే మోహిత్‌రెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించుకుందాం



చిన్నగొట్టిగల్లు పంచాయతీలో ఎన్నికల ప్రచారం

భాకరాపేట: చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని చిన్నగొట్టిగల్లు మండల వైఎస్సార్‌ సీపీ అధ్యక్షుడు కొండారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అక్బర్, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి కోరారు. బుధవారం చిన్నగొట్టిగల్లు, తిప్పిరెడ్డిగారిపల్లె పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఇంటింటికి వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలతో కూడిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలి... మోహిత్‌రెడ్డి ఎమ్మెల్యే కావాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా అఖండ మెజారీటీతో గెలిపించుకుందామన్నారు. పార్టీ నాయకులు రఘునాథరెడ్డి, నారాయణరెడ్డి, బావాజీ, ఇర్షాద్, రియాజ్, ప్యారూ, మునిరాము, హరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవం



ఆటో కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

చంద్రగిరి: కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలో వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం మేడే జెండాలను ఎగురవేస్తూ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చంద్రగిరి టవర్‌క్లాక్ వద్ద ఉన్న ఆటో కార్మికుల స్టాండ్ వద్ద వేడుకలను ప్రారంభించారు. ముందుగా కార్మిక జెండాలను ఎగురవేశారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కార్మికుడి పాత్ర కీలకమైనదని తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు కార్మికుడు వివిధ పనుల్లో నిత్యం సతమతమవుతూ కుటుంబాన్ని పోషించడానికి కష్టపడుతుంటారని తెలిపారు. అటువంటి కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులు డ్రైవర్లకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. నాయకులు కొత్తపాటి కోటీశ్వర్ రెడ్డి, సందిపుట్టి బాలకృష్ణ, ఈశ్వర్‌రెడ్డి, శేఖర్, ఫయాజ్, కృష్ణమూర్తి, రమేష్, సోము తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అభివాదం



ఇస్త్రీ చేస్తూ రజక సోదరుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



దాసరివీధిలో మంగళ హారతులతో స్వాగతం



జగనన్న అంటేనే ఓ నమ్మకం

- మరోమారు వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధం
- అర్హత మేరకు ప్రతి కుటుంబానికి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు లబ్ధి
- టీడీపీ బూటకపు హామీలను నమ్మొద్దు..
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెల్లడి
- చంద్రగిరిలో అభివృద్ధి పనులకు రూ.41.96 కోట్లు నిధులు

చంద్రగిరి: రాష్ట్ర ప్రజలకు జగనన్న అంటేనే ఓ నమ్మకం, భరోసా అని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. మరోమారు వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బుధవారం చంద్రగిరిలో మన ఊరికి – మన మోహిత్ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ముందుగా నాగాలమ్మ ఆలయం సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి చంద్రగిరి మార్కెట్ యార్డు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కూడా బైక్ నడిపి, యువతలో ఉత్సాహం నింపారు. తొలుత పార్టీ శ్రేణులు మోహిత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. మిట్టవీధికి చేరుకున్న మోహిత్‌రెడ్డికి గుమ్మడి కాయ, కొబ్బరి కాయలతో దిష్టి తీసి, మహిళలు హారతులు పట్టారు. ఇంటింటికీ కరపత్రం అందజేసి ఓటును అభ్యర్థించారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ కేంద్రంలో చేరుకొని బ్యాలెట్ నంబర్ –1 ఫ్యాన్ గుర్తు ఉండే బటన్ నొక్కాలని సూచించారు. దాసరి వీధి, జమండ్ల వీధిలో ఎన్నికల ప్రచారం అనంతరం బహిరంగ సమావేశంలో ప్రజలను ఉద్దేశించి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రసంగించారు.

జగనన్న మేనిఫెస్టోతో జన సంక్షేమం

ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్‌ సీపీ 2024 మేనిఫెస్టోను ప్రతి వర్గానికి సంక్షేమం అందించాలనే లక్ష్యంగా రూపొందించారన్నారు. జగనన్న ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కళ్ల ముందే కనపడుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్ళీ ఆశీర్వదిస్తారని, మరింత అభివృద్ధికి సంపూర్ణ మద్దతు తెలియజేయనున్నారని వెల్లడించారు. అర్హత మేరకు ప్రతి కుటుంబానికి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు జగనన్న ప్రభుత్వంలో లబ్ధి చేకూరిందన్నారు. టీడీపీ బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా ప్రజా సంక్షేమానికి అంకిత భావంతో సంకల్పిస్తానని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. రెండు పర్యాయాలు నాన్నను చంద్రగిరి పంచాయతీలో మెజారిటీ ఇచ్చి ఆదరించారని తెలిపారు. ఇదే తరహాలో తనను కూడా ఆశీర్వదించాలని కోరారు.

రాజీ పడకుండా అభివృద్ధి పనులు

చంద్రగిరిలో రాజీ పడకుండా అభివృద్ధిని పరుగులు పెట్టించామన్నారు. రూ.41.96 కోట్లు నిధులతో 123 పనులు చేపట్టామని తెలిపారు. 50 ఏళ్ల కాలం నాటి శ్మశాన వాటిక సమస్య పరిష్కరించి 1.80 ఎకరాల స్థలాన్ని కేటాయించామని చెప్పడంతో స్థానిక ప్రజలు జేజేలు పలికారు. చంద్రగిరిలో రోడ్లు లేని వీధులు లేవన్నారు. పంచాయతీలో సిమెంట్ రోడ్లు, రైతు భరోసా కేంద్రం, మహిళా స్వయం సహాయక సంఘ భవనం, జగనన్న సమావేశ మందిరం, పాల శీతలీకరణ కేంద్రం, యోగా ధ్యాన మందిరం, గ్రామ వేదికలు, డిజిటల్ లైబ్రరీ తదితర అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. మరింత అభివృద్ధికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌ సీపీ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



చంద్రగిరిలో భారీ బైక్ ర్యాలీ

చంద్రగిరి అభివృద్ధే ధ్యేయం



మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మాతృమూర్తి చెవిరెడ్డి లక్ష్మి

- పద్మావతీపురంలో చెవిరెడ్డి లక్ష్మి ప్రచారానికి విశేష స్పందన

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి తోడుగా మోహిత్‌రెడ్డిని అసెంబ్లీకి పంపించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి కోరారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలం పద్మావతిపురంలో గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఆమె పర్యటనకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమం, అభివృద్ధి పనులను వివరించారు. తండ్రికి తగ్గ తనయుడిగా జనం ముందుకు వచ్చిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన చేసిన మేలును తలచుకున్న కొంత మంది మహిళలు, వయో వృద్ధులు తప్పకుండా చెవిరెడ్డి బిడ్డ మోహిత్‌రెడ్డికి మంచి జరుగుతుందని ఆశీస్సులు అందించారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి, పెద్దలపై గౌరవం కలిగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు సేవ చేసేందుకు రావడం అభినందనీయమంటూ తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్సార్‌ సీపీ ప్రచారం హోరు

- పాల్గొన్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి
- ఎండను సైతం లెక్క చేయక తరలివచ్చిన జనం

చంద్రగిరి: 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ దగ్గర పడడంతో ప్రచారం హోరెత్తించారు. తిరుచానూరు పంచాయతీ పరిధిలో సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయక జనం తరలివచ్చి మోహిత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలతో హోరెత్తించారు. వీధుల్లోని రహదారులన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. ప్రతి ఇంటా హారతులతో సాదర స్వాగతం పలికారు. అమ్మవారి దీవెనలతో తిరుచానూరు పంచాయతీ అన్ని విధాలా అభివృద్ధి జరిగిందని హర్షిత్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తుంచుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ నరేష్‌రెడ్డి తదితరులు లు పాల్గొన్నారు.



తిరుచానూరులో భారీ ర్యాలీ



వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ తిరుపతి రూరల్ మండలం పేరూరులో సర్పంచ్ దామినేటి కేశవులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం.
- తిరుపతి రూరల్

ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌ సీపీకే ఉంది

- 50 ఏళ్లలో జరగని అభివృద్ధి, సంక్షేమం అమలు
- ప్రజాసంక్షేమం కోరే వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపిస్తారు
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- పెరుమాళ్లపల్లి పంచాయతీలో 3,774 మందికి రూ.15.23 కోట్లు సంక్షేమ నిధులు,
- సి.మల్లవరంలో 5,317 మందికి రూ.19.14 కోట్ల సంక్షేమ నిధులు



మహిళలకు అభివాదం చేస్తూ ప్రచారం

తిరుపతి రూరల్: ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌ సీపీకి మాత్రమే ఉందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. 50 ఏళ్లలో ఎన్నడూ జరగని అభివృద్ధి, సంక్షేమం అమలు చేసినట్లు వెల్లడించారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పెరుమాళ్లపల్లి, సి.మల్లవరం పంచాయతీలలో మన ఊరికి – మన మోహిత్ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. బైక్ ర్యాలీతో యువత మోహిత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. రాజకీయంగా తొలి అడుగు వేసిన పెరుమాళ్లపల్లి పంచాయతీలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. పెరుమాళ్లపల్లి, సి.మల్లవరం పంచాయతీలలో బహిరంగ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం జగనన్న వలంటీర్ల వ్యవస్థ ద్వారా సుపరిపాలన అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ముస్లింలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీల ఆర్థిక సంక్షేమానికి, రాజకీయంగా ప్రాధాన్యం కల్పించి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. వలంటీర్ల వ్యవస్థపై టీడీపీ నేతలు ఈసీకి ఫిర్యాదు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. పింఛనుదారులను ఇబ్బందులకు గురిచేశారని, ఈ పాపం శాపంలా మారుతుందని విమర్శించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే జగనన్నను సంక్షేమం, అభివృద్ధి కొనసాగించేందుకు తప్పక ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి, పార్టీ నాయకులు సేవలు అందించారని తెలిపారు. తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

అభివృద్ధే పరమావధి

అభివృద్ధే పరమావధిగా పెరుమాళ్లపల్లి పంచాయతీలో 3,774 మందికి రూ.15.23 కోట్లు నిధులు సంక్షేమ పథకాల ద్వారా అందజేశామన్నారు. సి.మల్లవరం పంచాయతీలో రూ.19.14 కోట్ల నిధులతో 127 అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సి.మల్లవరంలో 5,317 మంది లబ్ధిదారులకు రూ.20.40 కోట్లు సంక్షేమ నిధులు పంపిణీ చేశామన్నారు.



పెరుమాళ్లపల్లి బైక్‌ర్యాలీలో యువతతో కలిసి బైక్ నడుపుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

వైఎస్సార్‌ సీపీలో చేరిన మాజీ ఎంపీటీసీ



వైఎస్సార్‌ సీపీలో చేరిన మాజీ ఎంపీటీసీ చినబాబు, మాజీ సర్పంచ్ శేఖర్, మాజీ వార్డ్ మెంబర్ పెదబాబు

పాకాల: మండలంలోని ఇరంగారిపల్లి పంచాయతీకి చెందిన టీడీపీ మాజీ ఎంపీటీసీ మునికృష్ణ(చినబాబు), మాజీ సర్పంచ్ శేఖర్, మాజీ వార్డ్ మెంబర్ పెదబాబు వైఎస్సార్‌ సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్‌ సీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, పొలిటికల్ ఇన్‌చార్జ్ పులికేశవమూర్తిరెడ్డి వీరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ విధివిధానాలు నచ్చి, ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. తుడా చైర్మన్‌గా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేసిన కృషి అభినందనీయమని, ఇలాంటి నాయకుడు సమాజానికి అవసరమని పేర్కొన్నారు. నేటి నుంచి మోహిత్‌రెడ్డి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. డివిజన్ అధ్యక్షుడు కపిలేశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ వసంత, మాజీ జెడ్పీటీసీ పవన్‌కుమార్, నంద, భరత్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.